వచ్చిందా.

రాలేదు.

రాకపోతే?

రాకపోతే ఎందుకు కేక వేశావురా అని వాడిని మళ్ళీ కోపపడి వాళ్ళంతా వెళ్ళిపోయినారు.

ఎందుకు వెళ్ళిపోయినారూ?

పులి రాలేదుగా.

ఎందుకు రాలేదూ?

ఎందుకు రాలేదేమిటిరా? అప్పటికి రాలేదు.అంతే అన్నాను. రాధిగాడు ఏదో సందేహంగా మూశాడు. పులి ఎందుకు రాలేదా అని కామాలు వాడి సందేహం. నాలోనేను నవ్వుకొని కథసాగించాను. అరేయి అప్పుడే మైందో కథ విను.

ఆ

దాని తరువాత కాసేపటికల్లా నిజంగా పులివచ్చింది.

పెద్ద పులా?

ఆ.

అమ్మయ్యో ఎట్లా వచ్చిందినాన్నా.

అడవిలోంచిగాండ్రు గాండ్రుమనిఅరుస్తూవచ్చింది.

భయంవేయలేదూ?

వేసింది.

అడవిలోకి.

ఎందుకూ?

తింటానికి.

ఊఁ.

ఆ తరువాత గొల్లవాడువచ్చి చూచి ఏడ్చాడు.

ఎందుకు ఏడ్చాడూ?

ఖరీదుగ గొర్రెలు పోయినందుకు.

గొర్రెలు ఏమైపోయినై.

ఆ పులి తినేసింది. రామన్న అయ్యో, నా గొర్రెలు పోయి అయ్యో అని ఏడ్చాడు. చూశావా అబద్ధం ఆడుటవల్ల ఎంత నష్టమో అని పూర్తిచేశారు కథ.

* * * *

ఇంతలోకే మా కాంతం పేరంటానికి వెళ్ళివచ్చి అన్నం పెడతారా నాన్న అంటూ రాధాయిని తీసు కెళ్ళింది.

అమ్మా. నాన్న మంచి కథ చెప్పారే.

ఏం కథ నాయనా నాకు చెప్పు వింటాను. అన్నది ఆవిడ.

అదికాదే అమ్మ గొర్రెలున్నాయటే. ఉంటే రామన్నా...

''రామన్న ఎవరా నాయినా?''




వస్తే?

వస్తే పెద్దగా కేకలు పెట్టాడు పులి పులి అని.

ఎందుకూ?

భయంవేసి.

ఊఁ.

ఎన్ని కేకలు వేసినా తండ్రి వాళ్లూ రాలేదు.

భయం వేసింది అని కలిపాడు మా రాధాయి.

ఎవరికిరా? అని అడిగాను.

వాళ్ళకే?

ఛాఛా అదిగాదు. భయంవేసికాదూ వాళ్ళు రాక పోవటం ఇది వరకులాగా తమాషాకు రామన్న కేకలు వేస్తున్నాడనుకొన్నారు.

ఊఁ అని రాధాయి బిక్క ముఖం వేశాడు.

పులి వచ్చి, రెండు గొర్రెలను ఎత్తుకెళ్ళింది.

ఎక్కడికీ.

''గొర్రెలను కాసే గొల్లవాడి తండ్రి?''

ఆ అయితే...

రామన్న పొలానికి పోయినాడట. వెడితే గొల్లవాడికి ఆకలైంది. అయితే గొర్రెలను తిందామనుకొన్నాడు. గొర్రెలను చంపద్దూ తింటానికి? అందుకని గొర్రెలను చంపటానికి పులిని రమ్మనాడట. ఆ పులి ఎంత సేపటికి రాలేదు. పులీ, పులీ అని కేకేశాడు. ఎందుకు అట్లాగ కేకవేస్తావు అని తండ్రి కోపడ్డాడట. చివ్వరకు పులి మెల్లగా వచ్చేసి రెండు గొర్రెలను తీసుకొని అడవిలోకి వెళ్ళిపోయింది. గొల్లవాడు పులీ, గొర్రెలను తిన్నారు. రామన్న ఏడ్చాడట!

ఎందుకురా?

వాడికి లేకుండా తిన్నారని కామాలు—

ఈ కథ వింటూ వరండాలో ఉన్న నేను: వంట ఇంట్లో వున్న కాంతం ఒక్కసారే నవ్వాము—

### క్యాసెట్ గెలుపొందిన కాలమ్ కథ

''నాని సిగరెట్టు ప్రటారా!'' ఆరేళ్ళ కొడుకుకి సిగరెట్టు కొనుక్కుని రమ్మని పురమాయించాడు రాజు.

''నీ కెన్నిసార్లు చెప్పాలి - చిన్న పిల్లలతో సిగరెట్లు తెప్పించొద్దని'' రాజును ఎదురు ప్రశ్నించాడు నాని.

''ఉష్! ... మీ అమ్మ వింటుంది వెళ్ళరా'' అంటూ చేతిలో అరవై పైసల చిల్లర వుంచాడు.

''మీ కెన్నిసార్లు చెప్పినా వినరే! ... అలా బయటకెళ్ళి ఒక పాకెట్ తెచ్చుకోండి. చిన్న పిల్లచేత తెప్పిస్తే వాడు పెద్దాడు అవకుండానే సిగరెట్టు కాల్చే ప్రమాదం వుందని గ్రహించరేం?'' విసుక్కుంది అరుణ వంటింట్లోంచి బయటకొచ్చి.

''సిగరెట్టు కాల్చితే ఏం చెడిపోరులేవే''

# సగం సిగరెట్టు

పేపర్లో తలదూర్చుతూ గొణిగాడు రాజు.

''ఏమన్నారు?'' గట్టిగా అడిగింది అరుణ.

''ఏం లేదులే!'' సర్ది చెప్పాడు.

''ఈసారి మిమ్మల్నేం అనను. నానిగాడికి రెండు వొడ్డిస్తే సరి'' విసవిస వంటింట్లోకి వెళ్ళిపోయింది అరుణ.

పిల్లిలా లోపలికి వచ్చాడు నాని.

''అమ్మ తిట్టి వెళ్ళిపోయిందా''

''అవును!'' రాజు తగ్గుస్థాయిలోనే జవాబిచ్చాడు.

''నన్ను కోప్పడుతుందేమో!'' భయం నటించాడు నాని.

''నువ్వెళ్ళి సురేష్ యింట్లో ఆడుకో పో .... మర్చిపోతుంది కాస్సేపటికి'' సిగరెట్టు కోసం చేయి ముందుకు చాచాడు.

నాని సిగరెట్టు తీసి చూపిస్తూ పుటుక్కున సగానికి తుంచి సగం సిగరెట్టు రాజు పైకి విసిరేశాడు.

''అరెరే! ఏంట్రా ఆ పని! బంగారం-లాంటి సిగరెట్‌ను పాడుచేశావే!'' సగం సిగరెట్టు చేతిలోకి తీసుకుంటూ అన్నాడు.

''నిన్న నాకు పెద్ద పెన్సిలు ఇమ్మంటే సగం చేసి ఇచ్చావే! అందుకే నీకూ సగం సిగరెట్టే!!'' సగం సిగరెట్టు జేబులో వేసుకుని తుర్రుమన్నాడు నాని.

—బుధ